# షీ టీమ్స్‌తో మహిళల్లో ఆత్మస్థైర్యం

## రాచకొండ షీ టీం డీసీపీ షేక్ సలీమా

**ఖైరతాబాద్:** అకౌంటెంట్ జనరల్ ఆఫీసులో గురువారం ప్రాంతీయ శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాచకొండ షీ టీం డీసీపీ షేక్ సలీమా మాట్లాడుతూ... షీ టీమ్స్ వచ్చిన తరువాత మహిళపై దాడులు తగ్గాయన్నారు. మహిళల్లో ఆత్మస్థైర్యం పెరిగిందన్నారు. ప్రతి తల్లి పిల్లలకు రోల్ మోడల్‌గా ఉండాలని, వారి కోసం చిన్న చిన్న త్యాగాలు చేసి వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఎదుగుతున్న ఆడపిల్లలతో తల్లిదండ్రులు కొంత సమయం కేటాయించాలన్నారు. మహిళలు కుటుంబ బాధ్యతలు, ఆఫీసు పనులు బ్యాలన్స్ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రాంతీయ శిక్షణ సంస్థ డైరెక్టర్ జనరల్ చందాపండిట్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేర్ హాస్పిటల్ సీనియర్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సుధాసిన్హా, మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించిన యంగెస్ట్ మౌంటెయినర్ మలావత్ పూర్ణ, ఏజీ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న షీ టీం డీసీపీ షేక్ సలీమా

సాక్షి హైదరాబాద్
Fri, 11 March 2022
https://epaper.sakshi.com/c/66738581

Andhra Jyothi

# తల్లిదండ్రులకు డీసీపీ సలీమా సూచన

ఖైరతాబాద్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు తమ పిల్లలను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలంటే త్యాగాలు చేయక తప్పదని రాచకొండ కమిషనరేట్ షీ టీమ్స్ విభాగం డీసీపీ షేక్ సలీమా అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ప్రాంతీయ శిక్షణా సంస్థ వారు ఏజీ కార్యాలయంలో గురువారం మహిళా దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. టీనేజ్ పిల్లలతో గడిపేందుకు తల్లిదండ్రులు సమయం కేటాయించాలని, వారి నడవడికను గమనిస్తూ జాగ్రత్తలు చెప్పాలని సూచించారు. సీనియర్ అంకాలజిస్ట్ డాక్టర్ సుధాసిన్హా మాట్లాడుతూ.. మహిళలకు రక్తహీనత, ఎముకలు గట్టిపడడం, కేన్సర్ రాకుండా జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించిన మలావత్ పూర్ణ, నిర్వాహక సంస్థ డైరెక్టర్ జనరల్ చందా పండిట్ తదితరులు పాల్గొన్నారు.